మంచిర్యాల జిల్లా మందమర్రిలో పోలీసులు అదుపులో ఉన్న ఆటో డ్రైవర్లు

ఆటోడ్రైవర్ల అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం

- రాష్ట్రవ్యాప్తంగా ఆటోడ్రైవర్ల ముందస్తు అరెస్టులు
- హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లో అడ్డగింతలు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆటోడ్రైవర్ల హెచ్చరికలు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ఉపాధి కోల్పోయామని, హామీ మేరకు ఆర్థిక సాయం చేయాలనే డిమాండ్‌తో ఆటోడ్రైవర్ల అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఆటోడ్రైవర్లు హైదరాబాద్‌కు తరలివచ్చారు. హిమాయత్‌నగర్ ఏఐటీయూసీ కార్యాలయం నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీగా బయల్దేరేందుకు సిద్ధమైన ఆటోడ్రైవర్లను కాస్త ముందుకు వచ్చిన తర్వాత పెట్రోల్‌బంక్ కూడలిలోనే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం ఆటోడ్రైవర్లను నిర్బంధించి నగరంలోని వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. ఆటో జేఏసీ నాయకులను ముందుస్తుగానే అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ల జేఏసీ నాయకులు మారయ్య, వెంకటేశ్, సత్తిరెడ్డి మాట్లాడుతూ.. ఉచిత బస్సు స్కీమ్ తీసుకొచ్చి ఆటోడ్రైవర్లకు ఉపాధి లేకుండా చేశారని, ఆటోడ్రైవర్లను ఆదుకుంటామన్న ప్రభుత్వం దారుణంగా మోసగించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. చర్చలకు పిలుస్తామని మాటిచ్చిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ తమ ఉద్యమం ఆగదని.. ప్రభుత్వం హామీలన్ని నెరవేర్చే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.

ఆటోడ్రైవర్లకు ఇంత విషం ఇవ్వండి

ఆటో డ్రైవర్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్

కోల్‌సిటీ, డిసెంబర్ 20 : కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసినందుకు తమ చేతులతో తమ చెంపలను కొట్టుకుంటున్నామని ఆటోడ్రైవర్ల యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన గోదావరిఖనిలో విలేకరులతో మాట్లాడారు. ఆటో డ్రైవర్ల ఉసురు పోసుకోవడం కంటే ఈ ప్రభుత్వ పెద్దలే తమకు ఇంత విషం ఇవ్వాలని చెప్పారు. వెంటనే ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.12 వేలు ఇవ్వాలని కోరారు.

ఆటో కార్మికుల అరెస్ట్

నమస్తే నెట్‌వర్క్ డిసెంబర్ 20: సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీకి బయలుదేరి ఆటో యజమానులు, డ్రైవర్లను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా హైదరాబాద్‌కు వెళ్తున్న ఆటో కార్మికులను ముందస్తుగా అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు.

కేటీఆర్‌ను కలిసిన ఆటోవాలాలు

అలంపూర్ చౌరస్తా, డిసెంబర్ 20 : హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆటోవాలాలు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో కలిసి తమ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడుతున్నందుకు ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే 100 మందికిపైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇకపై ఎవరూ అలాంటి పనులు చేయొద్దని భరోసానిచ్చారు. మీ సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబయి
ఫోన్: 022-22820427

అప్లై చేయడానికి QRని స్కాన్ చేయండి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI)లో క్లరికల్ కేడర్‌లో జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ట్ సేల్స్) రిక్రూట్‌మెంట్

భారతీయ స్టేట్ బ్యాంకు రెగ్యులర్ బేసిస్‌లో జూనియర్ అసోసియేట్స్ (కస్టమర్ సపోర్ సేల్స్) నియామకం కోసం అర్హులైన భారతీయ పౌరులనుండి దరఖాస్తులు కోరుచున్నది

ఖాళీల సంఖ్య :
సాధారణ : 13735 + బాక్ లాగ్ : 456

అర్హత ప్రమాణాలు (వయస్సు, అర్హత మొదలైనవి) అవసరమైన ఫీజులు మరియు ఇతర వివరాలు, ఆన్‌లైన్ దరఖాస్తు మరియు ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు లింక్‌తో పాటు, బ్యాంక్ వెబ్‌సైట్ https://bank.sbi/web/careers/current-openings ప్రకటన నం. CRPD/CR/2024-25/24 లో లభిస్తుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసే ముందు మరియు ఫీజు చెల్లించే ముందు పూర్తి ప్రకటనని చూసి, తమ అర్హతలను నిర్ధారించుకోమని సలహా.

- ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లింపు తేదీ : 17.12.2024 నుండి 07.01.2025 వరకు.

ఏవైనా సందేహాలు ఉన్నా, దయచేసి మాకు – "CONTACT US" —> "Post Your Query" లింకు ద్వారా వ్రాసి పంపండి. ఈ లింకు మీకు బ్యాంకు వెబ్ సైట్ https://bank.sbi/web/careers/current-openings లో లభించును.

స్థలం: ముంబై
తేదీ: 17.12.2024
మహానిర్వహణాధికారి (ఆర్‌పీ & పీఎం)

36 Years of Excellence

అద్భుత ఫలితాల పరంపర మా సొంతం

Aakash
Medical | IIT-JEE | Foundations

115484 (102359 Classroom + 13125 Distance & Digital) NEET (UG) 2024 లో ఆకాషియన్లు అర్హత సాధించారు

3081 (2819 Classroom + 262 Distance & Digital) JEE (Advanced) 2024 లో ఆకాషియన్లు అర్హత సాధించారు

Aakash క్లాస్ రూం ప్రోగ్రాం ఛాంపియన్లు

AIR 1 720/720 Ayush Naugraiya 4 Year Classroom
AIR 1 720/720 Arghyadeep Dutta 2 Year Classroom
AIR 1 720/720 Aryan Yadav 1 Year Classroom
AIR 1 720/720 Mridul M Anand 3 Year Classroom
AIR 1 720/720 Palansha Agarwal 2 Year Classroom
AIR 1 720/720 Iram Quazi 1 Year Classroom
AIR 25 Rishi Shekher Shukla 2 Year Classroom
AIR 67 Krishna Sai Shishir 4 Year Classroom
AIR 78 Abhishek Jain 4 Year Classroom
AIR 93 Hardik Aggarwal 2 Year Classroom
AIR 95 Ujjwal Singh 4 Year Classroom
AIR 98 Rachit Aggarwal 4 Year Classroom

స్టార్స్ ఆఫ్ ఆకాష్ తెలంగాణ (క్లాస్ రూం ప్రోగ్రాం)

Anuran Ghosh, AIIMS, Bhubaneswar, NEET (UG) 2024
Sai Pranav L, AIIMS, Mangalagiri, NEET (UG) 2024
Rizwan Sheikh, AIIMS, Rishikesh, NEET (UG) 2024
A Venkata Jayanth, AIIMS, Nagpur, NEET (UG) 2024
Karra Sarvagna, AIIMS, Raipur, NEET (UG) 2024
Rishi Shekher Shukla, IIT, Bombay, JEE (Adv.) 2024
Ujjwal Singh, IIT, Bombay, JEE (Adv.) 2024
Murikinati Sai Divya Teja Reddy, IIT, Bombay, JEE (Adv.) 2024
Surya Prakash Pingali, IIT Kanpur, JEE (Adv.) 2024
Viswanath K S, IIT, Bombay, JEE (Adv.) 2024 and many more...

Though every care has been taken to publish the result, yet Aakash Educational Services Ltd. shall not be responsible for inadvertent error, if any.

Appear for Instant Admission cum Scholarship Test (iACST)
Get up to 90% Total Scholarship*
Hurry! Batches Filling Fast
Register for FREE
Visit: iacst.aakash.ac.in
Scan the QR Code to Register for the Test
* Terms & Conditions apply

పదవ తరగతి బోర్డ్ బూస్టర్ ఎర్లి బర్డ్ బాచ్‌లో కేవలం కొన్ని సీట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి
అడ్మిషన్ కై మీ సమీప బ్రాంచ్ ను ఫోను లో లేదా నేరుగా సంప్రదించండి.

ADMISSIONS OPEN 2025-26

CLASS 8th* Studying Students — Foundation Courses for School Exams / Olympiads
*Please Contact Your Nearest Branch For More Details
CLASS 9th-10th Studying Students — School Plus and Prep Plus Courses for School / Board Exams, Pre-NEET / Pre-IIT along with Olympiads
CLASS 11th Studying Students — 2 Year Integrated Classroom Courses for NEET / IIT / EAMCET
CLASS 12th Studying Students — 1 Year Integrated Classroom Courses for NEET / IIT / EAMCET

Call Your Nearest Branch
Hyderabad
Habsiguda: 8800950201
Himayatnagar : 8800013001
Kondapur: 8800897955
Kothapet: 8800013004
Kukatpally: 8800013003
Shaikpet: 8800013006
S R Nagar: 8800013002
Suchitra: 8800948902
Trimulgherry: 8800013009
KARIMNAGAR: 8800013007
NIZAMABAD: 8800857521
WARANGAL: 8800013016
Now @ MAHABUBNAGAR 7265888999
Scan for Nearest Branch
36 Years of Excellence
Scan the QR Code to Download Aakash App
VISIT: aakash.ac.in
CALL (TOLL-FREE): 1800-102-2727